**S-13-A**

# మధ్యంతర పరీక్షలు (2018 - 19)

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - ఎ & బి

తరగతి : 8 (గరిష్ఠ మార్కులు : 80) సమయం: 2.45 గం॥

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 ని॥ సమయం ఉంటుంది.
2. విద్యార్థి "విభాగం-ఎ"కి సంబంధించిన జవాబులు నిర్దేశించిన సమాధాన పత్రంలో రాయాలి.
3. "విభాగం-బి"కి సంబంధించిన జవాబులు అదే సమాధాన పత్రంలోనే రాసి, "విభాగం-ఎ" సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.
4. "విభాగం-బి"కి సంబంధించిన జవాబులు, "విభాగం-ఎ" సమాధాన పత్రంలో రాసినట్లయితే మార్కులు ఇవ్వబడవు.

సమయం : 2 గం॥ **పార్ట్ - ఎ** మార్కులు : 60

**I. అవగాహన - ప్రతిస్పందన : (24 మార్కులు)**

1. ఈ క్రింది పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి. 1×8=8

ఆయత పక్ష తుండహతి ........................................ దీని బయోరుహాననా !

(లేదా)

భూషలు గావు మర్త్యులకు ...................... భూషణముల్ నశియించునన్నియున్.

ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. (4 × 1 = 4 మా)

కుటుంబంలో తల్లి పాత్ర అత్యంత కీలకమైంది. గౌరవప్రదమైంది. అందుకే ఒకప్పుడు మాతృస్వామ్య వ్యవస్థ ఏర్పడింది. "ఇంటికి దీపం ఇల్లాలు" అనే నానుడిని బట్టి భారతీయ సంస్కృతిలో స్త్రీకి ఎంతటి ఉన్నత స్థానం ఇచ్చారో అర్థమౌతుంది.

P.T.O

ప్రశ్నలు :

2. కుటుంబంలో ఎవరి పాత్ర కీలకమైనది ?

3. ఒకనాటి వ్యవస్థ ఏమిటి ?

4. పైపేరాలో ఉన్న నానుడి ఏమిటి ?

5. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి ?

**ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి. (4X1=4మా)**

కాలం చాలా విలువైనది. క్షణము పోయినా మరల దానిని వెనుకకు తీసుకురాలేము. కనుక సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యను, ధనాన్ని సాధించాలి. అప్పుడే సమాజం నిన్ను గౌరవిస్తుంది.

ప్రశ్నలు :

6. చాలా విలువైనది ఏది ?

7. మరల తిరిగి రానిది ఏది ?

8. వ్యక్తిగా నీవు వేటిని సాధించాలి ?

9. పైపేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ క్రింది పరిచిత పద్యం చదవండి. ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి. (4X1=4మా)**

చదువు జీర్ణమైన స్వాంతంబు పండును
తిండి జీర్ణమైన నిండు బలము
చెఱుపుగుర్చు రెండు జీర్ణముల్ గాకున్న
విశ్వహిత చరిత్ర ! వినరమిత్ర !

ప్రశ్నలు :

10. స్వాంతము ఎప్పుడు పండుతుంది ?

11. బలం ఎప్పుడు వస్తుంది ?

12. చదువు, తిండి జీర్ణంకాకపోతే ఏం జరుగుతుంది ?

13. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి ?

ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. (4×1=4మా)

వేరు పురుగు చేరి వృక్షంబు చెఱచును
చీడపురుగు చేరి చెట్టు చెఱచు
కుత్సితుండు చేరి గుణవంతు చెఱచురా !
విశ్వదాభిరామ ! వినురవేమ !

ప్రశ్నలు :

14. వేరుపురుగు ఏమి చేస్తుంది ?

15. చీడపురుగు ఏమి చేస్తుంది ?

16. గుణవంతుడిని ఎవరు చెడగొడతారు ?

17. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచెయ్యండి ?

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత : (36 మార్కులు)

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. (2×2=4మా)**

18. "అమ్మకోసం" పాఠ్యభాగ రచయిత గురించి వ్రాయండి ?

19. "కలసి ఉంటే కలదు సుఖం" – అనే మాటను కుటుంబానికి అన్వయించి వివరించండి ?

**క్రింది వానిలో ప్రతి విభాగంలో ఒక ప్రశ్నకు 10 లేదా 12 వాక్యాల్లో సమాధానం రాయండి. (4×8=32మా)**

20. "సమర్థులైన కొడుకులు తల్లిదండ్రుల కష్టాల్ని తొలగిస్తారు". ఈ వాక్యాన్ని సమర్థిస్తూ అమ్మకోసం పాఠం సారాంశాన్ని వివరించండి.

(లేదా)

సమిష్టి – వ్యష్టి కుటుంబాల మధ్య వ్యత్యాసమేమిటి ? వాటి పరిణామాలేమిటి ? వివరించండి ?

21. హద్దులు – హద్దులు పాఠంలోని హాస్య సన్నివేశాన్ని ఒకదానిని వివరించండి.

(లేదా)

శతక సాహిత్యం సమాజానికి ఎలాంటి మేలు చేసిందో సోదాహరణంగా వివరించండి ?

22. వేసవి సెలవుల్లో మీరు మీ స్నేహితుని ఇంటికి వెళ్ళారు. ఆ కుటుంబం మిమ్ముల్ని ఎంతో ప్రేమగా చూసుకుంది. ఇంటికి వచ్చాక కృతజ్ఞతలు తెలుపుతూ, మీ స్నేహితునికి "లేఖ" రాయండి ?

**(లేదా)**

ప్రస్తుత కాలంలో వృద్ధుల్ని వృద్ధాశ్రమాల్లో చేరుస్తున్నారు. ఇది సరియైన పనికాదని ప్రజలకు తెలుపుతూ ఒక కరపత్రం తయారుచేయండి.

23. "అమ్మకోసం" పాఠం ఆధారంగా గరుడునికి, కద్రువకుమారులకు మధ్య జరిగిన చర్చను "సంభాషణ" రూపంలో రాయండి ?

**(లేదా)**

"అమ్మ" గొప్పతనాన్ని తెలుపుతూ ఒక చక్కని వ్యాసం రాయండి ?

Regd. No. [ ] **S-13-B** Marks : [ ]

# మధ్యంతర పరీక్షలు (2018 - 19)

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - బి

తరగతి : 8 (గరిష్ఠ మార్కులు: 20)

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 17 | 18 - 23 | 24 - 43 | | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : .................................................. క్రమ సంఖ్య : ..............................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

## III. భాషాంశాలు : (20 మార్కులు)

గీత గీసిన పదాలకు సరైన సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి. $20 \times 1 = 20$

24. <u>లావు</u> గలవాడు ధైర్యంగా ఉంటాడు. (అర్థాన్ని గుర్తించండి) [ ]

ఎ) బలము బి) జలము సి) కులము డి) బిలము

25. <u>కార్యము</u> లందు జాగ్రత్త అవసరము. (అర్థాన్ని గుర్తించండి) [ ]

ఎ) వని బి) పని సి) గని డి) తుని

26. <u>పాము</u> పుట్టలో దాగి యుంటుంది. <u>ఫణి</u> బుసలు కొడుతుంది. [ ]

(సమానార్థక పదాన్ని గుర్తించండి)

ఎ) గర్వము బి) సర్వము సి) సర్పము డి) ఉర్వర

P.T.O

27. <u>**ఆకాశం**</u>లో మేఘాలు క్రమ్ముకున్నాయి. (సమానార్థక పదాలు గుర్తించండి) [ ]

ఎ) అల-గోల బి) తరంగం-జలం

సి) పిడుగు -కురిశం డి) నభము-అభ్రము

28. ఆ <u>**పక్షి**</u> ఆకాశంలో ఆనందంగా విహరిస్తున్నది. (ప్రకృతి గుర్తించండి) [ ]

ఎ) పక్కి బి) పిట్ట సి) చిలుక డి) కాకి

29. ఆ రాజు <u>**కీరితి**</u> అందరికీ తెలుసు. (ప్రకృతి గుర్తించండి) [ ]

ఎ) ఆర్తి బి) కీర్తి సి) స్ఫూర్తి డి) నేర్పు

30. <u>**పక్షము**</u> దినములుగా రామచిలుక <u>**పక్షము**</u>లే కనిపించలేదు. (నానార్థాలు గుర్తించండి) [ ]

ఎ) కోడి-బాతు బి) కొంగ-పిల్లి

సి) 15 రోజులు - ఱెక్క డి) 20 రోజులు - చిలుక

31. ఇంద్రుడు <u>**అశని**</u> ధరించాడు. <u>**అశని**</u> పాతము భయం కలిగిస్తుంది. (నానార్థాలు గుర్తించండి) [ ]

ఎ) వజ్రాయుధం, పిడుగు బి) పాశుపతం, గొడుగు

సి) వేలాయుధం, మడుగు డి) ఇంద్రుడు, మేఘుడు

32. <u>**వినతాకుమారుడు**</u> బుద్ధిమంతుడు (వ్యుత్పత్తి పదాన్ని గుర్తించండి) [ ]

ఎ) రాముడు బి) వైనతేయుడు సి) భీముడు డి) దుర్యోధనుడు

33. నేను తరగతిలో <u>**చిట్టచివర**</u> బెంచీలో కూర్చుంటాను (సంధి గుర్తించండి) [ ]

ఎ) అకారసంధి బి) ఆమ్రేడిత సంధి

సి) ఉకార సంధి డి) టుగాగమ సంధి

34. రావణుడు <u>**అత్యుగ్ర**</u> మైన తపస్సు చేశాడు. (విడదీసిన రూపం గుర్తించండి) [ ]

ఎ) అతి + ఉగ్ర బి) అత్య + ఉగ్ర సి) అత్యు + ఉగ్ర డి) అత్ + ఉగ్ర

35. గరుత్మంతుడు <u>**మహాబలం**</u> కలవాడు. (విగ్రహవాక్యం గుర్తించండి) [ ]

ఎ) గొప్పబలం బి) గొప్పదైన బలం సి) గొప్పదికాని బలం డి) తక్కువ బలం

36. "రాము **మంచిబాలుడు**" (సమాసాన్ని గుర్తించండి) [ ]

ఎ) షష్ఠీతత్పురుష సమాసం బి) అవ్యయీభావ సమాసం

సి) ద్విగుసమాసం డి) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

37. జయ ఇంటికి వెళ్ళింది, విజయ బడికి వెళ్ళింది. (సంయుక్త వాక్యంగా మార్చండి) [ ]

ఎ) జయ, విజయ ఇంటికి వెళ్ళారు బి) జయ ఇంటికి, విజయ బడికి వెళ్ళారు

సి) విజయ, జయ బడికి వెళ్ళారు డి) జయ, విజయ ఇళ్ళకు వెళ్ళారు.

38. వర్షాలు **పడితే** పంటలు పండుతాయి. (ఇది ఏ రకమైన వాక్యం) [ ]

ఎ) క్త్వార్థం బి) శత్రర్థకం సి) చేదర్థకం డి) ప్రశ్నార్థకం

39. **శ్రీరామా** నీ నామము గొప్పది. (గీతగీచిన పదం ఏ గణం) [ ]

ఎ) మగణము బి) నగణము సి) సగణము డి) తగణము

40. గీత బజారుకు వెళ్ళింది. గీత కూరగాయలు కొన్నది. (సంశ్లిష్టవాక్యంగా మార్చండి) [ ]

ఎ) గీత బజారుకు వెళ్ళి, కూరగాయలు కొన్నది.

బి) గీత బజారుకు వెళ్ళింది, కూరగాయలు కొనలేదు.

సి) గీత బజారుకు వెళ్ళింది కానీ ఇంటికి వచ్చింది.

డి) గీత కూరగాయలు కొనడానికి బజారుకు వెళ్ళింది.

41. తాత భారతం చదివి, నిద్రపోయాడు. (సామాన్య వాక్యాలుగా మార్చండి) [ ]

ఎ) తాత భారతం చదవలేదు. నిద్రపోలేదు.

బి) తాత భారతం చదివాడు. నిద్రపోలేదు.

సి) తాత భారతం చదివాడు. తాత నిద్రపోయాడు.

డి) తాత భారతం చదివాక నిద్రపోయాడు.

**క్రింది పదాలతో సొంతవాక్యాలు వ్రాయండి.**

42. అందం – ఆనందం

________________________________________

43. హక్కులు – బాధ్యతలు

________________________________________